నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | ADILABAD | పేజీలు : 12 PAGES


## రేవంత్‌రెడ్డి తీరు అమానవీయం

- కుట్రలు, కుతంత్రాలు, హత్యా రాజకీయాలు కాంగ్రెస్‌కు కొత్తకావు
- ఓటమి భయంతోనే హస్తం పార్టీ దాడులు
- పచ్చని తెలంగాణలో చిచ్చురేపుతోంది
- ఆయిల్ పామ్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా రూ.2,00,016 విరాళం
- నాలుగు గ్రామాల రైతులు 25 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

..2లో




నిర్మల్ అర్బన్ : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న రైతులు

## గాంధీభవన్‌ను కిరాయికి ఇవ్వండి

- కౌంటర్లు పెట్టి టికెట్లు అమ్ముకోండి
- పార్టీని నమ్ముకున్న వారిని నట్టేట ముంచింది..
- శ్యాంనాయక్ అవినీతి పరుడు.. టికెట్ ఇవ్వడం దారుణం
- హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డికి మూడెకరాల భూమిచ్చాడు..
- శ్యాం నాయక్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..
- విలేకరులతో పీసీసీ సభ్యుడు గణేశ్ రాథోడ్

..2లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉట్నూర్ జడ్పీటీసీ చారులత రాథోడ్





ఆసిఫాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు గణేశ్ రాథోడ్

# కాంగ్రెస్‌లో కల్లోలం

పారాచ్యూట్ నేతలకు టికెట్ల కేటాయింపుపై ఆగ్రహావేశాలు

- ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో నిరసనలు
- మూడు రోజులుగా అట్టుడుకుతున్న ఆదిలాబాద్ జిల్లా..
- హోరెత్తుతున్న నిరసనలు.. వేలాది మందితో బైక్ ర్యాలీలు..
- మూటలిచ్చినోళ్లకేనా టికెట్లు అని బహిరంగంగా మండిపాటు
- తాజాగా జరిగిన సమావేశాలకు కాంగ్రెస్ నాయకుల గైర్హాజరు

- 2లో..

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో** రెండో విడుత కాంగ్రెస్ టికెట్ల పంపిణీ వ్యవహారం కల్లోలం రేపుతోంది. ఏండ్లుగా జెండా మోసినవారికి కాకుండా పారాచ్యూట్ నేతలకు కేటాయించడంపై సీనియర్లు గుర్రుగా ఉన్నారు. హస్తం అధిష్టానంతో అమీతుమీ తేల్చుకోవడానికి రెడీ అవుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులకు, ఇతర ప్రాంతాల నుంచి వలసొచ్చిన వారికి టికెట్లు ఎలా ఇస్తారని బహిరంగంగానే నిరసనకు దిగుతున్నారు. మొత్తానికి మూడు రోజులుగా టికెట్ల విషయంలో రెండు జిల్లాలు అట్టుడుకుతున్నాయి. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడని, డబ్బుల మూటలిచ్చినోళ్లకే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి హాజరుకాలేదు. బోథ్‌లో నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీకి పార్టీ సీనియర్‌లు గైర్హాజరయ్యారు. ఖానాపూర్ విషయంలో అధిష్టానం నిర్ణయంపై ఉట్నూర్ జడ్పీటీసీ చారులత రాథోడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ)*

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

..2లో

- కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- హస్తం పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు

చెన్నూర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



## బీజేపీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలి

..2లో

- లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏమాజీ
- బెల్లంపల్లిలో శ్రేణులతో కలిసి రాస్తారోకో



బెల్లంపల్లి పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు




.. మధ్యపేజీలో

# తెలంగాణొచ్చే.. ఉద్యోగాలిచ్చే..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేలాదిగా ఉద్యోగాల భర్తీ**

**తెలంగాణ సర్కారు** రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగనిరీతిలో లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా జంబో రిక్రూట్‌మెంట్ నిర్వహించి యువతీయువకుల కలను సాకారం చేసింది. గ్రూప్స్, పోలీస్, ఇరిగేషన్ వంటి ప్రతి శాఖలో జాబ్స్‌కు నోటిఫికేషన్ జారీ చేయగా ప్రతిభ గల అభ్యర్థులు కొలువులు కొట్టుకున్నారు. ఉద్యోగార్థులు కూడా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రణాళికాబద్ధంగా చదివారు. ఒక్కొక్కరు ఐదారు ఉద్యోగాలు కూడా సాధించారు. రాష్ట్ర సర్కారు చొరవ తీసుకొని నిరుపేదల బిడ్డలకు ఉచితంగా భోజనం, కోచింగ్ ఇప్పించింది. ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలవారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తుండగా వేలాది మంది గిరిజన బిడ్డలు ఉద్యోగాలు సాధించారు. పైరవీలు, అవినీతికి తావులేకుండా జాబ్స్ ఇవ్వడంతో ఉద్యోగాలు సాధించిన వారితోపాటు వారి తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త జోనల్ వ్యవస్థ బాగా ఉపకరించడంతో స్థానికులకు ఉద్యోగావకాశాలు లభించాయి. *- మంచిర్యాల, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- పైరవీలు, అవినీతికి తావులేకుండా జాబ్స్ ఇచ్చిన సర్కారు
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ
- రెక్కాడితే డొక్కాడని గిరిజన కూలీ బిడ్డలకు కొలువులు
- ఉద్యోగస్తుల తల్లిదండ్రుల అభిప్రాయాలు